# అదే భాగ్యము

- గరిమెళ్ళ సుజాత

**ఆంధ్రభూమి-ఆటా పోటీలో ఎంపికైన కథ**

పక్షుల కిలకిలలు, ఉడుతలు వేసే విజిల్స్, పిచ్చుకల కిచకిచలు జామ చెట్టు ఎక్కి కొమ్మకొమ్మలలో చేరి వాటి సంగీతాన్ని వినిపిస్తూ ఉంటే కిటికీ పక్కనే పడుకున్న భాస్కర్ కళ్లు తెరిచాడు.

కిటికీ వైపు చూడగానే పచ్చని జామచెట్టు, తెల్లగా తెల్లారిన వెలుగు.. ఒక్కసారి ఉలిక్కిపడ్డాడు భాస్కర్.

"సుగుణా! లే! టైం ఎంతయ్యిందో తెలుసా? ఎప్పుడైనా ఇంతసేపు పడుకున్నావా?"

'తెల్లవారుజాము నాలుగు గంటలకే ఎప్పుడూ సుగుణ లేస్తుంది. అలాంటిది ఈరోజు అయిదుగంటలు దాటిపోయింది. ఏమైందబ్బా?' తనలో అనుకున్నాడు భాస్కర్.

"నువ్వు నన్ను లేపేదానివి. అలాంటిది ఈరోజు నిన్ను లేపవలసి వస్తోంది..లే సుగుణా.."

సుగుణ బద్ధకంగా లేస్తూ "అయ్యో! ఈరోజు అసలే చాలా పన్లు ఉన్నాయి. రాత్రంతా నిద్రలేదండి. ఏవేవో ఆలోచనలు. మూడుగంటలదాకా మేల్కొనే ఉన్నాను. నాలుగ్గంటలకి లేద్దామనుకున్నాను. అలా నిద్ర పట్టేసింది" అని గబగబా లేచింది సుగుణ.

"ఎలాగూ లేటుగా లేచావు. ఆ జామచెట్టు కొమ్మలలో చూడు. ఎన్నిరకాల పక్షులో! వాటి సంగీతం లేకపోతే ఇంకా తెలివిరాదు" అన్నాడు భాస్కర్.

"నేను రోజూ చూస్తూనే ఉన్నానండి. రాత్రి అంతా ఋషి పక్షులు. పగలంతా ఇవి జామకాయ పండకుండానే గింజలు తిని, తొక్కలను పొట్టుపొట్టుగా క్రిందపడేస్తాయి" అంటూ స్టౌ అంటించి ఒక పక్క కాఫీకి నీళ్ళు, మరోపక్క పాలు పెట్టి వంటిల్లు తుడిచి, వాష్‌బేషిన్ వేపు నడిచింది.

పళ్లు తోముకుని వచ్చేసరికి నీళ్ళు, పాలు కూడా మరిగాయి.

భాస్కర్‌కు తడిముఖం తుడుచుకుంటూనే కాఫీ తాగడం అలవాటు.

భర్తకి కాఫీ ఇచ్చి తాను కూడా త్రాగడం మొదలుపెట్టింది.

"ఈరోజు కేరేజీ వంట అవదండి. ఎందుకంటే నేను ఎప్పుడు స్నానం, పూజ చేయగలను. మీరు ఏడుగంటలకే వెళ్ళిపోతారు. రవీంద్ర చేత పంపుతాను లెండి"

"అలాగే పంపు సుగుణా! ఈరోజుతో సరే కదా నీ కేరేజీ! రేపటి నుంచి హాయిగా సుఖపడుదువుగాని" అంటూ ఖాళీ గ్లాసు భార్యకిచ్చి షేవింగ్ చేసుకుని స్నానానికి బాత్‌రూంకి వెళ్లాడు భాస్కర్.

గేట్ కొడుతున్న చప్పుడు వినిపించి సుగుణ గబగబా వెళ్లింది. గేటు అవతల నరేన్! హైదరాబాద్ నుండి.

"అప్పుడే గోదావరి వచ్చేసిందా..!" అని తల్లి అంటూంటే "ఏమిటమ్మా గేటుకి ఇంకా తాళం తీయలేదు. గేటు దగ్గర ఉన్న పేపర్ తియ్యలేదు"

"గేటు తీయడం, పేపర్ తీసి చూడడం మీ నాన్నగారి డ్యూటీ! ఆయన అలవాటు" అంటూనే గబగబా తాళం తీసి కొడుకు చేతిలో బ్యాగు అందుకుంది.

నరేన్ పేపర్ తీసి చూస్తూనే లోపలికి నడిచాడు. "అమ్మా! నాన్న ఏరి?" అన్నాడు.

"నాన్న స్నానం చేస్తున్నారు. తమ్ముడు ఇంకా నిద్రలేవలేదు. రాత్రి పన్నెండు దాకా చదువుతాడు. నిద్రలేవడం లేటు అవుతుంది. నువ్వు వచ్చేవని తెలిస్తే ఎగిరి గంతేసి మరీ లేస్తాడు" అంది సుగుణ.

"అమ్మా! నాన్నగారి ఫోటో పేపర్లో పడింది చూడమ్మా!"

కొడుకుకి హార్లిక్స్ ఇచ్చి, తానుకూడా కూర్చుని పేపర్ అందుకుంది.

ఇంతట్లో భాస్కర్ బాత్‌రూం నుంచి వస్తూనే "ఏరా నరేన్! ఈ ఒక్కరోజు కోసం హైదరాబాద్ నుండి వస్తావా? మళ్లీ రేపే వెళ్లాలి అన్నావు! రావద్దని చెప్పాను కదా!"

"ఈరోజు చాలా ఇంపార్టెంట్ నాన్నగారూ. స్నేహితులు అందరూ వస్తున్నారు. వైజాగ్ నుంచి మావయ్యలు, అత్తయ్యలు, పిన్ని,చిన్నాన్నగారు, ఎంఇఓ, ఎంపిపి ప్రెసిడెంట్, పెదనాన్నలు ఇంత మంది ఇంకా నా అక్కలు, బావలు, తమ్ముడు అందరూ ఉండి నేను ఒక్కడిని లేకపోతే ఎలా ఉంటుంది నాకు? నేను ఈరోజు రాకుండా ఎప్పుడు వచ్చినా ఈరోజుని మళ్లీ తీసుకురాగలమా? ఈ సంతోషం నాకు ఎలా దొరుకుతుంది నాన్నగారూ..!" అంటూ లేచాడు నరేన్.

"సుగుణా! ఈరోజు పేపర్ కూడా చదవలేదు. లేటుగా వస్తే అన్నీ ఆగిపోతాయి. విశేషాలు ఏమిటి?"

"ముఖ్యమైన విశేషమేనండీ. ఇది చూడండి" అంటూ అతని ఫోటో అతనికే చూపించింది సుగుణ.

"పదవీ విరమణ శుభాకాంక్షలు

గురువుగారి దివ్య ఆశీస్సులతో

36 సంవత్సరాల సర్వీసు పూర్తిచేసి, పరోపకారిగా, ఎంతో మంచి మనిషిగా సంఘానికి సేవచేసి పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ భావిభారత పౌరులను మనదేశానికి సేవలందించడానికి తీర్చిదిద్దిన భాస్కరరావు గార్కి శుభాకాంక్షలు. వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ

ఇట్లు

-తోడళ్ళుడు, బావమరుదులు

మరియు ఇతర కుటుంబ సభ్యులు

భాస్కర్‌కి పేపర్ చదవగానే కళ్లంట నీళ్ళు బొటబొటా రాలాయి.

"గురువుగారు" అనే పేరు చదివేసరికి కళ్లంట నీళ్ళు తిరిగాయి.

తోడళ్ళుడు, బావమరుదులు, వాళ్ల అభిమానం. తన కోసం డబ్బు ఖర్చుచేసి పేపర్ ప్రకటన ఇచ్చి ఈరోజు సన్మానించడానికి రాబోతు

న్నారు. నాకు ఇలాంటివి ఇష్టం లేవన్నా వినకుండా వేం ఇంతమందిమి ఉండగా మీరు ఇంటికి ఒక్కరూ రావడమేమిటని హడావిడి చేస్తున్నారు.

★ ★ ★

"టిఫిన్‌కు రండి" అన్న సుగుణ పిలుపుతో లేచాడు భాస్కర్.

భాస్కర్, సుగుణ, నరేన్, రవీంద్ర అందరూ ఒకేసారి టిఫిన్లు చేసేరు.

సుగుణ, వచ్చేవాళ్ళ అందరికోసం వంటలో పడింది. భాస్కర్ స్కూలుకు వెళుతూ "మీరంతా మూడుగంటలకి రండి" అని చెప్పి వెళ్లాడు.

"నాన్నగారూ! అమ్మ చెప్పింది. నేను పన్నెండు గంటలకి మీకు క్యారేజీ తెచ్చేస్తాను" అన్నాడు రవీంద్ర.

"సరే అలాగే" అని భాస్కర్ బయలుదేరాడు.

భాస్కర్‌కి ఏదో చెప్పలేని బాధ, దిగులు.

'ఈరోజుదాకా నా డ్యూటీలో నేను ఉంటూ మచ్చలేని మనిషిగా పేరు తెచ్చుకున్నాను. రేపటి నుంచి నాకు ఎలా తోస్తుంది? జీవితంలో ఈ మలుపు ప్రతి ఉద్యోగికి తప్పదు' అనుకున్నాడు భాస్కర్.

కూనిరాగాలు తీస్తూ చాలా సంతోషంగా వంటలు ఒక్కొక్కటి తయారుచేస్తున్నది సుగుణ.



ఎందుకో తన భర్త పదవీ విరమణ తనకెంతో గర్వంగా ఉంది. తన అన్నయ్యలు తన తండ్రి రిటైర్ అవకుండానే అతి చిన్న వయస్సులోనే పోయారు. పదవీకాలం పూర్తిచేసుకోవాలంటే ఎంతో అదృష్టం ఉండాలి. పైగా భాస్కర్‌కి మూడుసార్లు సన్మానం. ఎవరికైనా ఇలా జరుగుతుందా...!

'టీచర్స్ డే' నాడు మళ్లీ టీచర్స్‌డే నాటికి రిటైర్ అయిపోతారని మండలంలో ఎమ్మెల్యే గారు సన్మానం చేశారు. జూలై ఆరున సెంటర్ క్లాసు టీచర్స్ అంతా సన్మానం చేస్తామన్నారు.

ఈరోజు జూన్ 29. ఆ ఊర్లో వాళ్ళు, మన కుటుంబం, మన చుట్టాలు, బంధువులు, ప్రెసిడెంట్ వీళ్లందరం సన్మానం చెయ్యబోతున్నాం. అంత అదృష్టం ఎవరికి దక్కుతుంది.

అసలు జూన్ 30న రిటైర్ అవ్వాలి కానీ జూన్ 30 ఆదివారం కావడం వల్ల ఈరోజు అవవలసి వస్తున్నది.

మళ్లీ గేటు చప్పుడు అయ్యింది "రవీంద్రా! ఎవరో చూడండి. మీ కబుర్లు ఎప్పటికీ తెమలవు. అందరూ వచ్చేస్తారు. స్నానాలు చెయ్యండి"

## నీలిరంగు చంద్రుడు

ఆస్ట్రేలియాలో ఇసుక, రాయి ముక్కలను మోసుకుంటూ వచ్చిన ఒక గాలి దుమారం సూర్యుని యొక్క ఎరుపు, పసుపు పచ్చని కిరణములను కనబడకుండా చేయడంతో చంద్రుడు నీలమైన రంగులో కనిపిస్తాడు.

## ఫిడేల్ మ్యూజిక్

ఫ్లోరిడాలోని కారివిల్లేలో ప్రతి ఏడాది అంతర్జాతీయ స్థాయిలో ఎర్రలను బయటకు కురిపించుటకు ఫిడేళ్లను పోటీపడి వాయించుతారట. ఆ ఫిడేల్ మ్యూజిక్ ఎర్రలను మట్టిలో నుండి బయటకు లాగుతుందిట.


## పలకరించు పద్ధతి

టిబెట్‌లో వంగి నాలుకను మూడుసార్లు బయటకు సాచడం, ఒకరిని వినయంగా పలకరించే పద్ధతట.

## నీరో భార్య సౌందర్యం

ప్రాచీన రోమ్ చక్రవర్తి నీరోభార్య పాప్పియా రాత్రి పూట ముఖానికి రొట్టెముక్కలు, గాడిదపాలు పట్టించుకుని ముఖసౌందర్యాన్ని అభివృద్ధి చేసుకుండేదిట. ఆమె అందానికి అప్పటి ప్రజలు అచ్చెరువొందేవారట.

-కె.సత్యనారాయణ




"అమ్మా! అక్కలు, బావలు వచ్చేరే!"

అక్కడినుంచే వాళ్ళు "హలో నరేన్! అమ్మా! బాగున్నారా!"

సాంబారులో పొడి జల్లుతున్న సుగుణ చెయ్యి కడుక్కుని హాలులోకి వచ్చింది.

చేతులు తుడుచుకుంటూ "ఆనంద్! సుధాకర్ బాగున్నారా!" అల్లుళ్లని ముందు పలకరించింది.

"అవునూ! అత్తయ్యా వంటలు వీధిలోకి ఘుమఘుమ వాసనలొస్తున్నాయి. ఏం వంటలు చేసారేమిటి?" పెద్దల్లుడు ఆనంద్ అడిగాడు.

పిల్లలు "అమ్మా బాగున్నావా?" ఈలోగా మనుమలు "అమ్మమ్మా! బాగున్నావా?" ఎవరితో మాట్లాడాలో ఒక్క క్షణం సుగుణకి అర్థంకాలేదు.

ఈలోగా తనలోనే 'వంటలు పూర్తిచెయ్యాలి' అనుకుంటూ సుగుణ కంగారుగా పరుగుతీసింది.

రవీంద్ర అందరికీ మంచినీళ్ళు ఇచ్చాడు.

"ఆనంద్! నీకు ఇష్టమని బొబ్బట్లు చేద్దామనుకున్నాను. ఈరోజు లేవడం లేటయిపోయింది. ఇంక ఆ పని పెట్టుకుంటే ఏ పనీ అవదు. అందుకని పులిహోర, సేమ్యా పాయసం, మామిడికాయ పచ్చడి, వంకాయ బంగాళాదుంప, బఠానీ కలిపి కూర, క్యాబేజీ, కొబ్బరికాయ కూర, సాంబారు, ఆవకాయ, పెరుగు. ఇంతే!" అంది సుగుణ.

"చాలు అత్తయ్యా! అవన్నీ తింటే చాలదా ఏమిటి? సంక్రాంతికి ఎలాగూ బొబ్బట్లు పెడుతూనే ఉన్నావు"

అన్నయ్య కొడుకు అవడం వలన చాలా చనువుగా ఉంటాడు ఆనంద్.

ఈలోగా పెద్దమ్మాయి వాణి వంటింట్లోకి వెళ్ళి టీ కలుపుతోంది.

"వస్తూనే వంటింట్లోకి దూరిపోయావా! కాసేపుకూర్చో" అంటూ సుగుణ టీకి కప్పులన్నీ సర్దుతూ "ముందు టిఫిన్లు చెయ్యండి నేను టీ తెస్తాను" అంది.

"మీరు వచ్చేక నాకింకే బెంగలేదు. ధైర్యం వచ్చేసింది" అంటూంటే-

"అమ్మా! టిఫిన్లు చేసి వచ్చేశాం" అన్నారు పిల్లలు.

'ఇంతసేపు ఉండలేరు' అనుకుంటూ. చిన్న మనవరాలు చంక దిగదు "అమ్మమ్మా అమ్మమ్మా ఎత్తుకో" అంటూ. పెద్ద మనవళ్ళు మాట వినమని వాళ్ళు.

ఇదంతా చూసి "అమ్మా! కాసేపు నీ మనవలతో హాలులోకి వెళ్లి గడుపు" అంది వాణి.

"ఇంకా అన్నాలు ఒకటే కదా! వంట అంతా అయిపోయింది. మేము చేసేస్తాములే" అందరూ కూర్చుని టీలు తాగుతూ మాట్లాడుకుంటున్నారు. సుగుణ కాసేపు మనవలతో గడిపింది.

"పెన్నీ! మీరు ఎలా కలిశారు?" అడిగింది,

"పిన్ని అమ్మ ఆఫీసుకు ఫోన్ చేసిందని వచ్చేటప్పుడు మా ఇంటిదగ్గర దిగండి. అందరం కలిసి వెడదాం" అంది.

పిన్ని ఇంటికి మేం వచ్చేశాం.

అనకాపల్లి నుండి అందరూ వచ్చేరు.

అలాగే బాగుంది. రవీంద్ర స్నానం చేసి వచ్చేడు.

"అమ్మా నాన్నకి క్యారేజీ కట్టేవా?"

"ఆ.. కడుతున్నాను. నీవు భోజనం చేసి వెళ్ళిపో. అక్కడ ఉండిపోవచ్చు" అల్లుళ్ళు ఇద్దరికీ, కొడుకులు ఇద్దరికీ ముందు భోజనాలు వడ్డించేసింది సుగుణ.

భోజనాలు చేస్తూనే చిన్నళ్ళుడు సుధాకర్, రవీంద్ర కేరేజీ పట్టుకుని బండి మీద వెళ్లారు

"అక్కడ డెకరేషన్ కూడా చెయ్యాలి. లేదా ఎలా చేశారో చూడవచ్చు" అంటూ.

వాళ్ళు చూసుకుంటారు' అనుకుంది సుగుణ.

నరేన్, పెద్దల్లుడు ఆనంద్ పూలదండలు, బొకేలు తేవడానికి వెళ్ళారు.

వాళ్ళు ఇలా వెళ్ళారో లేదో వైజాగ్ నుంచి సుగుణ చెల్లి, మరిది, తమ్ముళ్ళు, మరదళ్ళు, వదినలు ఇద్దరూ, అందరూ కార్లలో దిగారు. ఆడపి ల్లలు ఇద్దరూ వీరు తిన్న ఎంగిలి ఎత్తి వాళ్లందరికీ విస్తర్లు సర్దుతున్నారు. వచ్చిన వాళ్లతో సుగుణ మాట్లాడుతున్నది.

సుగుణ మరిదికి పోర్టికో క్రింద కూర్చోవడం, పడుకోవడం అంటే ఎంతో ఇష్టం. అక్కడ కూర్చుండిపోయారు. ఇంటికెదురుగా గేటు లేకుండా సైడ్‌కి ఉండడం వలన పడుకున్నా అందరం కూర్చున్నా వీధిలోకి కనపడరు. చెల్లి వంటింట్లోని వంటలు చూసి 'అక్క ఒక్కర్తీ ఇన్ని వంటలు ఎలా చేసిందో! ఎప్పుడు లేచిందో ఏమిటో' అని చిన్నగా అనుకుంటున్న చెల్లి మాటలు వినబ డుతున్నాయి.

వదినలు బాత్‌రూంకి వెళ్లారు. మరదళ్ళు కూర్చున్నారు.

ప్రయాణం అలసట వాళ్ళ ముఖాలలో కనపడుతున్నది.

ఇంక తమ్ముళ్లిద్దరూ పూలమొక్కలు, క్రోటన్స్, తోట అంతా కలియతిరుగు తున్నారు.

"అక్కా! తినడానికి పనికివచ్చే చెట్లు అన్నీ ఇక్కడ వేసేవు. సపోటా, జామ, బత్తాయి, కరివేపాకు, కొబ్బరి అన్నీ చాలా బాగా వేశావు" అంటూ ముఖం అంతా సంతోషంతో వెలిగిపోతున్నాడు చిన్న తమ్ముడు.

పెద్ద తమ్ముడు "ఇక్కడ చూడు! గేటు పక్క క్రోటన్స్, పోర్టికో దగ్గర పూల మొక్కలు, అవతలి సందులో విరజాజి, సన్నజాజి, శంఖం పూల పాదు, నూతికి దగ్గరలో డిసెంబరం, గొబ్బి, మంకెలపూలు, కాడమల్లి, చుక్క మల్లి అటు మూలగా నందివర్ధనం, ఇవిగాక గేటుకి ఎదురుగా మల్లి చెట్లు లైన్‌గా, డాబా మెట్లు ఎక్కేదారిలో గోలాలతో మరువం, గులాబీలు, మందారం అందంగా, ఎర్రగా గుత్తులు గుత్తులుగా పూసే పూలు. అక్కా ఇంత ప్లాన్డ్‌గా ఎలా వేశావే మొక్కలన్నీ" అడిగాడు పెద్ద తమ్ముడు.

"నాకు ఇంటిముందు పెద్ద మొక్కలు వేసి, ఇల్లు కనపడకుండా చెట్లు అడ్డు పడితే 'ఇంటి అందం కనబడదు. డాబామెట్లు కూడా చాలామంది ఇంటి ముందు నుంచి పెడతారు. నాకు అలా ఇష్టం ఉండదు. ఆ పక్కన నైరుతి నుంచి పెట్టమన్నారు. ఇంక, నందివర్ధనం ఆ మూల వేయడం వలన ఈ వీధిలో వాళ్లంతా దేవుడి పూజకు కోసుకుంటూ ఉంటారు. నేను ఉదయాన్నే కోసి ఇవ్వలేను కదా! నాకు క్యారేజీ వంట. దానితో సరిగా పూజ చెయ్యడానికి కూడా టైం ఉండదు.

ఇక జామ చెట్లు ప్రహరీ గోడ పక్కని వేశామనుకో పశువులు కాసుకునే పిల్లలు గేటు ఎక్కడం, గోడలు ఎక్కడం, దూకడం గేటు పక్క స్థంభాలు విర గ్గొట్టడం, బెడ్‌రూంకి దగ్గరలో కిటికీలోంచి కనపడుతూ, వేసవిలో ఎండ తాపాన్ని తగ్గించి, చల్లదనాన్ని ఇస్తుందని జామచెట్టు ఇక్కడ వేశాం. అన్నయ్యా! ఉదయాన్నే చూడాలి ఈ జామచెట్లు ఎంత సందడిగా ఉంటుందో. నేను టేపులో రికార్డు చేసుకున్నాను. ఆ రామచిలుకలు, పిచ్చు కలు, రకరకాల పక్షులు, ఉడుతలు ఎంత రణగొణ ధ్వని చేస్తాయో! మేం ఈ పక్షులన్నింటినీ బంధించి పెంచుతున్నాం. కానీ అక్క వాళ్ళు ఇంట్లో నేచురల్ గానే వినవచ్చు. చూసి వింటేనే ఆనందం తెలుస్తుంది" అంటూ సుగుణ చెల్లి, ఎప్పుడు వచ్చిందో తెలియదు అన్నయ్యలతో తన సంతోషాన్ని తెలియజే సింది.

"పిచ్చుకలు కిటికీలో వచ్చి అద్దం మీద వాలి ముక్కుతో పొడుస్తూ ఉంటాయి. ఆ దృశ్యం ఇంకా బావుంటుంది. ఆగ్నేయంలో ఆ అరటితోట చూశారా? ప్రతీరోజు అరటి ఆకులని, కరివేపాకు అని, మామిడికొమ్మలు, గోరింటాకు... అలా వచ్చి ఎవరో ఒకరు అడుగుతూనే ఉంటారు. కార్తీకమాసం అయితే దీపాలకి అరటి డిప్పలని వాళ్ళు అడగడం, వీళ్ళు విసుక్కోకుండా ఇవ్వడం. ఎప్పుడు ఏది అడిగినా లేదనకుండా ఇస్తారు. ఆ అమ్మ చాలా మంచిది అనుకుంటూ వెళ్ళిపోతారు" చెల్లి, తమ్ముళ్లతో మాట్లాడడం చూసి సుగుణ లోపలికి వెళ్లింది.


మరదళ్ళు ఇద్దరు, పిల్లలిద్దరు అందరికీ లైన్‌గా విస్తళ్లు వేసి వడ్డనలు చేసి అందర్నీ పిలుస్తున్నారు.

అందరూ వచ్చి సంతోషంగా కబుర్లతో సంతృప్తిగా భోజనాలు చేసి కార్లలో సర్దుకుని బయలుదేరారు.

అప్పటికి ఎం.ఇ.ఓ, ఎంపిపి వచ్చి కూర్చున్నారు. కొడుకులు ఇద్దరూ, అల్లుళ్ళు ఇద్దరూ వచ్చినవాళ్లకు కూల్‌డ్రింక్స్, స్వీట్స్ పెట్టడంలో నిమగ్నమ య్యారు.


స్కూలు విడిచే టైం అవుతూ ఉండడంతో సుగుణ చాక్‌లెట్లు పిల్లలందరికీ పంచడం మొదలెట్టింది.

భాస్కర్‌ని ప్రత్యేకంగా తెచ్చిన సింహాసనం లాంటి కుర్చీని మధ్యలో వేసి



## ముందుకు సాగుతుందా?

ఏవో కొన్ని కారణాల వల్ల సినిమాలు ఆగిపోతుంటాయి. అమీర్‌ఖాన్ సినిమాలంటే ఎలా ఉంటాయో లగాన్ చూస్తే తెలుస్తుంది. ఎందుకంటే వైవి ధ్యానికి మారుపేరుగా నిలిచిన అమీర్‌ఖాన్‌తో సినిమాలు తీయడానికి నిర్మా తలు ముందుకొస్తారు. ప్రస్తుతం అమీర్ రెమ్యూనరేషన్ ఏడున్నరకోట్లని అంచనా. ఇదిలా ఉంటే అమితాబ్‌బచ్చన్, అర్జున్‌రాంపాల్ తదితరులతో కలిసి అమీర్ నటిస్తున్న కొత్త చిత్రం రంగ్ దె బాసంతి చర్చనీయాంశం అయింది. ఈ చిత్రానికి ఫైనాన్స్ చేయడానికి ఎవరూ ముందుకు రాకపోవ డమే ఇందుకు కారణం.



కూర్చోబెట్టారు. సుగుణను కూడా పక్కన నిల్చోమన్నారు. సుగుణ వచ్చి నిల్చుంది.

పెద్దవాళ్లందరూ శాలువా కప్పడం, దండ వెయ్యడం, బొకే ఇవ్వడం...ఇలా పెద్దవాళ్లందరూ అయ్యాక ఇంట్లో వాళ్లంతా స్వీట్స్ ఇవ్వడం, శాలువా కప్పడం, దండలు వెయ్యడం... ఇలా ఎవరికి నచ్చిన రీతిలో వారు సన్మానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. చిన్నవాళ్లందరూ ఆయనకి నమస్కారం చేశారు.

ఆయన స్నేహితులు, అధికారులు అందరూ భాస్కర్ ఎంతో ఆదర్శవంతుడని, స్కూలుకు ముందుగా వచ్చి లేటుగా ఇంటికి వెళ్లడం, ఆయన స్కూలు పిల్లలను తీర్చిదిద్దడం ఇవే ఆయన చేసే చాలా మంచి పనులు. స్కూలు పరిసరాలు శుభ్రంగా ఉంచడం, పూలమొక్కలు నాటడం, అందరూ మా మాస్టారు, మన మాస్టారు అనుకుంటారే గానీ భాస్కర్ పేరే ఎవరికీ తెలియదు.



## అందమే మంత్రం

కొంతమందికి సహజ సిద్ధమైన అందం తక్కువున్నా పైపై మెరుగులతో అందర్నీ ఆకట్టుకుంటుంటారు. ఎవరినెలా బుట్టలో పడేయాలో తారలకి బాగా తెలును. సెలీనాజైట్లీ ఈ విషయంలో మిగతావారికంటే చాలా ముందుంటుంది. ఎందుకంటే ఆమె వేసుకునే డ్రెస్‌లు ఎప్పటికప్పుడు వెరైటీగా ఉంటాయి. 'ఇప్పుడు సినిమా హీరోయిన్స్ పాత తరం నటీమణుల్లా ఉండాలనుకోవడం లేదు. జనానికి వినోదం కావాలి. మన బాడీ లాంగ్వేజ్ జనానికి అర్థంకావాలి' అంటోంది సెలీనా. ఈమె నటించిన సూర్యం చిత్రం గురించి అంతా అనుకుంటున్నారు. ఈ సినిమా హిట్ అయితే ఆమె ఖాతాలో మరిన్ని అవకాశాలొచ్చి చేరతాయి.




భాస్కర్ కుటుంబంలో కూడా చాలా మంచిపేరు సంపాదించుకున్నాడు. తన వాళ్లందరికీ తనకి వీలయినంతలో ఎన్నో ఉపకారాలు చేశాడు.

భాస్కర్ తమ్ముడు మాట్లాడుతూ "ఈ నా చదువుకీ ఈ ఉద్యోగానికీ, నేను బ్రతికే ఈ బ్రతుకుకి మా అన్నయ్యే కారణం. మా అన్నయ్య నా కోసం ఇవన్నీ చెయ్యకపోతే నా జీవితమే లేదు'' నోటంట మాట రాక తమ్ముడు ఏడ్చేస్తున్నాడు.

మరదలు మాట్లాడుతూ "సొంత అన్నదమ్ముడిలా ఆదరించి ఎంతో అభిమానించేరు'' అని చెబుతూ తనకి నోటంట మాట రాలేదు. అలా కళ్లంట నీళ్ళు కారుతూనే ఉన్నాయి.

తన తమ్ముడు ఇన్ని రోజులు తనని మరచిపోయాడనుకున్నాడు భాస్కర్.

ఇంకా భాస్కర్‌ని మాట్లాడమన్నారు.

భాస్కర్ మాట్లాడుతూ "నా గొప్పతనం అంటూ ఏమీ లేదు. నేను చిన్నప్పటినుంచీ చదువుకుని, ఉద్యోగాలు సంపాదించడానికి చాలా కష్టాలు పడ్డాను. నాలాంటి కష్టాలు ఎవరూ పడకూడదు. నేను ఎంతో శ్రద్ధతో చదువు చెప్పేవాడిని. స్కూలుకి వేగంగా రావడానికి నా వెనక నాభార్య సహకారం కూడా ఉంది. నా దగ్గర చదువుకున్న వాళ్లంతా ఈరోజు డాక్టర్లు, లాయర్లు, లెక్చరర్లు, ఇంజనీర్లు, బ్యాంకు ఉద్యోగులు, టీచర్లు అయ్యారు. నా శిష్యులు అంతా ప్రయోజకులు అయ్యారు. ఇంతకన్నా నేను చెప్పేది ఏముంది. నాకు ఈ పదవీ విరమణ మీ అందరి సమక్షంలో జరగడం చాలా సంతోషంగా ఉంది. మీ అందరి అభిమానం చూసి చాలా గర్వంగా ఫీలవుతున్నాను. నేను రిటైర్ అవుతున్నందుకు ఏమీ బాధపడడం లేదు. నా స్థానంలో మరో నిరుద్యోగి జాయిన్ అవుతాడు. మరి ఒకరికి ఉద్యోగం కల్పించడం కోసం ప్రతి మనిషి రిటైర్ అవ్వవలసిందే. నా శేష జీవితం సంఘసేవకు వినియోగించుతాను నమస్కారం...'' అంటూ తన ప్రసంగాన్ని ముగించాడు.

అందరూ చప్పట్లు కొట్టారు.

భాస్కర్‌కి ఆడవాళ్లంతా హారతి ఇచ్చారు. ఆ పల్లెటూరి ప్రెసిడెంట్ పాట పాడింది. అందర్నీ ఆ పాట ఎంతో ఆకర్షించింది.

భాస్కర్‌కి సెండాఫ్ ఇచ్చి ఎవరి మట్టుకువారు బయలుదేరారు. ఇలాంటి ఫంక్షన్‌లు సినిమాలోనే కానీ నిజజీవితంలో సుగుణ ఎప్పుడూ చూడలేదు. చాలా సంతృప్తిగా ఉంది.

మర్నాడు ఆదివారం కావడం వల్ల అందరూ ఉండి సాయంత్రం అందరూ ప్రయణమయ్యారు.

వెడుతూ వెడుతూ పెద్ద బావమరిది "మీరు ఏమైనా ప్రైవేట్లు అవీ చెప్పడం మొదలుపెట్టండి. ఖాళీగా ఉంటే బుర్రకి అక్కరలేని ఆలోచనలు వస్తాయి'' అని చెప్పి బయలుదేరారు. వాళ్లందరూ వాళ్ల ఇళ్లకు రమ్మని "ఇప్పుడైనా నాలుగురోజులు ఉండేలా రండి. ఎప్పుడూ ఖాళీలేదు అనేవారు'' అన్నారు.

పెద్దకొడుకు నరేన్ హైదరాబాద్ గోదావరికి బయలుదేరుతున్నాడు. "నాన్నగారూ మా కోసం మీరేమీ సంపాదించక్కర్లేదు. ఇప్పటిదాకా మీరు ఏమీ సుఖపడలేదు. ఇటుపైన అయినా హాయిగా సుఖంగా ఉండండి'' అని తనకి నచ్చిన రీతిలో హితబోధలు చేశాడు.

"మా గురించి బెంగపెట్టుకోకు నరేన్! మేం బాగానే ఉంటాం'' తండ్రి భాస్కర్ ధైర్యం చెప్పాడు.

ఇంతలో సుగుణ ఆవకాయ, పచ్చళ్ళు, పిండి వంటలు అన్నీ సర్దిన బ్యాగ్ తెచ్చి నరేన్‌కి ఇచ్చి "ఆరోగ్యం జాగ్రత్త నానీ! ఎన్ని పనులు ఉన్నా టైంకి భోజనం చెయ్యి'' అంటూంటే సుగుణ మాటలు మధ్యలో ఆపి "ఏమిటమ్మా! మేం ఇంకా చిన్నపిల్లలమా? నేను బాగానే ఉంటాను. మీరు ధైర్యంగా ఉండండి'' అన్నాడు నరేన్.

కొడుకు ఎప్పుడు ప్రయాణం అయినా సుగుణ కళ్లలో నీళ్ళు కారుతూనే

ఉంటాయి.

"సరే టైం అయింది నేను బయలుదేరుతాను'' అన్నాడు నరేన్.

రవీంద్ర బైక్ అవతలపెట్టేడు.

"ట్రైన్ ఎక్కించి వస్తాను'' అంటూ ఇద్దరూ బై చెప్పి వెళ్ళారు. కనుచూపు మేర వరకూ తల్లీ, తండ్రీ నుంచొని లోపలికి వెళ్ళారు. ఇల్లంతా బోసిగా ఉంది.

ఒకరితో ఒకరు మాట్లాడుకోకుండా కుర్చీల్లో జారపడ్డారు.

* * *

మర్నాటి నుంచి దినచర్య మారిపోయింది.

కొద్దిగా లేటుగా లేవడం, భాస్కర్ స్నానం చెయ్యడం, పావుగంట భక్తి శ్లోకాలు చదువుకోవడం, తరువాత గుడికి వెళ్లడం, ఇంటికొచ్చి టిఫిన్ తినడం, కాసేపు పడుకోవడం, మళ్లీ భోజనం... నిద్ర...సాయంత్రం అలా పార్కుకి వెళ్ళి నలుగురు మాట్లాడుకోవడం.. చాలా నిరాశగా నీరసంగా కనబడుతున్నాడు భాస్కర్.

సుగుణ ఎన్నోమార్లు కారణం అడిగితే చెప్పలేదు. ఆయన బాధ దేని గురించో గుచ్చి గుచ్చి ఒకనాడు సుగుణ అడిగింది.

"నా రిటైర్‌మెంట్‌డేకి ఎవరినీ పిలవ్వద్దంటే మా అన్నయ్యలకి కబురుపెట్టావు. వాళ్ళు ఎవరైనా వచ్చారా?''

"ముందురోజే కదండి మనం చెప్పేము. ఆరోజు వాళ్ళు ఏమైనా పనిపెట్టుకున్నారో ఏంటో రాలేకపోయారు. దానికే ఇంత బెంగా?'' అంటూ సుగుణ లేస్తూ ఉంటే-

"సుగుణా! చిన్న విషయం విను. నా సన్మానం ఫోటోలు. అందరితో ఉండగా ఫోటోగ్రాఫర్ తెచ్చాడు. అందరూ ఫోటోలు చూసి చాలా బాగున్నాయి. మీ సన్మానం చాలా బాగా జరిగిందని మెచ్చుకున్నారు. మా అన్నయ్య కూడా ఆ ఫోటోలు చూశాడు. కనీసం బాగున్నాయి అని కూడా అనలేదు'' అని భాస్కర్ మొహం బాదగా పెట్టి అన్నాడు.

"ఇంట్లో వాళ్లని, ఇంట్లో వాళ్ళే మెచ్చుకుంటారా. పొగుడుకుంటారా'' అంటూ సుగుణ లేవబోయింది.

"సుగుణా! ఇంకో సంగతి చెపుతా విను. నా మనస్సుని బాగా బాధపెట్టింది ఈ విషయం''

"శాస్త్రిగారూ! మనం కూడా డబ్బు ఖర్చుపెట్టి సన్మానం చేయించుకోవలసిందండీ'' అని మా అన్నయ్య అన్నాడు. దానికేం చెబుతావు? నేను డబ్బుతో సన్మానం చేయించుకున్నానా?''

"మీరు ప్రతీది మనసులో పెట్టుకుని బాధపడకండి. మీ అన్నయ్యే కదా! పైవాళ్ళు కాదుకదా!''

"సుగుణా! ఈ ఊరిలో నేను ఇల్లెందుకు కట్టుకున్నాను. నా వాళ్లంతా నాకు దగ్గరగా ఉన్నారని. కానీ ఈరోజు నా అన్నవాళ్ళే నా ఇంటికి రావడానికి ఇష్టపడడం లేదు. కారణం తెలియదు. ఇల్లు కట్టకముందు వాళ్లింటికి మనం, మనింటికి వాళ్ళు ఎలా వెళ్లేవాళ్లం. ఎంత అభిమానాలు ఉండేవి. ఎప్పుడూ వస్తూ ఉండేవాళ్ళు. సడెన్‌గా రావడం మానేశారు. వాళ్లకి ఈర్ష్య, అసూయ ఎక్కువ అయిపోయాయి'' భాస్కర్ ఆవేశంగా చెప్పుకుంటూ పోతూంటే..

"ఏంటండీ మీ మాటలు! అదేమాట వాళ్ళు అంటే సమాధానం చెప్పగలమా?''

"ఏంటి సుగుణా! మనం ఎప్పుడూ ఒక్కలాగే ఉన్నాం. అలాగే అనుకుంటాం. ఎవరికివారే మంచివాళ్ళు అనుకుంటారు. ప్రతి మనిషీ అలా అనుకోకపోతే బ్రతకలేరు''

సుగుణ మాటలకు అడ్డు వస్తూ "నేను ఉద్యోగం చేసిన ఊరిలో, ఈ వీధిలో..అందరూ కూడా మనల్ని ఎంతో మంచివాళ్ళమని ఎంతో గౌరవిస్తారు'' భాస్కర్ మాట్లాడుతూ తువ్వాలు తీసుకుని లేచాడు.

"ప్రతీవాళ్లకి మంచి స్నేహితులే కాకుండా, ఒక శత్రువు కూడా ఉండాలండి. మనలో ఉండే లోపాలు మన శత్రువుకే తెలుస్తాయండి. ప్రతీది మీరు చాలా సీరియస్‌గా తీసుకుని బాధపడతారు. మీ అన్నదమ్ములు కౌరవులు కారు ఆస్తి కోసం దెబ్బలాడుకోవడానికి. ఎవరిది వాళ్ళే తింటున్నారు కానీ ఒకరికి ఒకరు పెట్టలేరు కదా. ఇదివరకంతా నాకు ఏమీలేదు. వాళ్ళు ఎక్కువ డబ్బు సంపాదించుకున్నారు. అందుకే నన్ను నిర్లక్ష్యంగా చూస్తున్నారు అనేవారు. ఈరోజు నాకు అన్నీ ఉన్నాయి అందుకే అభిమానంగా లేరు అంటున్నారు. మనవాళ్ళు ఎవరైనా, ఎవరు బాగుపడినా పడడమే ఎవరు సుఖపడినా సంతోషమే అనుకుంటారు గానీ ఇలా అక్కరలేని అనుమానాలు పడకండి. ఎవరికి ఎంత ఆస్తి ఉన్నా తినేది అన్నం, కట్టుకునేది బట్ట. ఎవరికున్నది వాళ్ళు తింటారు. వెళ్లేటప్పుడు మోసుకుపోయేది ఏమీ లేదు. అయినా రిటైర్ అయ్యాక మీకు ఛాదస్తం ఎక్కువ అయ్యింది. స్నానం చేసి రండి. భోజనం చేద్దాం'' అంది.


## శాకాహారపు చెప్పులు

న్యూయార్క్‌లోని మన్‌హట్టన్‌లో ఓ చెప్పుల షాపు ఉంది. దాన్ని పూర్తిగా శాకాహారులే నిర్వహిస్తున్నారు. 'మీరు మాంసం తినరప్పుడు తోలు చెప్పుల్ని, తోలు బెల్టుల్ని కూడా వాడకూడదు కదా! మా శాకాహారపు చెప్పుల్ని, బెల్టుల్ని వాడి చూడండి' అని బోర్డుపెట్టి మరీ ఆకర్షిస్తున్నారు వాళ్లు. ఇదివరకు అక్కడ జంతు వధశాల ఉండేదిట. దాన్ని ఎత్తివేసిన చోటే ఆ షాపుని తెరచి దానికి మూమూస్ అని ఆసక్తికరమైన పేరు పెట్టారట.

## పరిహారం

స్వీడెన్‌లో ఉంటున్న ఒక ఇరాకీ దేశస్థుడ్ని అతని కొలీగ్స్ ఒసామా బిన్ లాడెన్ అని వేళాకోళంగా పిలవసాగారు. అతని మేనేజర్లు కూడా అతన్ని టెర్రరిస్ట్ అనీ, డేమ్డ్ అరబ్ అని పేర్లు పెట్టి పిలిచేవారట. ఇది భరించలేక అతను న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. ఆ కేసుని విచారించిన న్యాయమూర్తులు అతనికి లక్షా అరవై వేల క్రేన్స్‌ని (మన కరెన్సీలో అయితే ఏడు లక్షల ఇరవై వేలు) అలా పేర్లు పిల్చినవాళ్లనుంచి ఫైన్‌గా వసూలు చేసి అతనికి ఇప్పించారట.

-తటవర్తి



"మీ వాళ్లంతా మంచివాళ్ళు, మీ వాళ్లంతా చూడు ఎంత అభిమానంగా ఉంటారో. మా కుటుంబం అలా లేదే అనే నా బాధ. నలుగురిలో కుటుంబం పరువు పోతుందే అని నా బాధ" ఎంతో బాధగా అన్నాడు భాస్కర్.

"మా వాళ్ళు అభిమానం పైకి కనపడుతున్నది. మీ వాళ్ళ అభిమానం లోపల ఉంటుంది. అందరూ మంచివాళ్ళే. ఏదో ఒకరోజు మీవాళ్లందరూ వస్తారు. ఆరోజు తొందరలోనే ఉంది. అప్పుడు మీరు చాలా సంతోషంగా నీవు అన్నది కరెక్టే అంటారు" అంది సుగుణ.

'వాతావరణాన్ని ప్రశాంతంగా మార్చడంలో సుగుణకి సుగుణే సాటి' అనుకుంటూ బాత్‌రూంకి వెళ్లాడు భాస్కర్.

* * *

భాస్కర్‌లో రానురాను నీరసం, నిర్లిప్తత, ఏదో పోగొట్టుకున్నట్టుగా ఉండడం సుగుణ ఏరోజుకారోజు కనిపెడుతూనే ఉంది.

సుగుణ కాపరానికి వచ్చిన దగ్గరనుంచి భాస్కర్ తనతో ప్రవర్తించే తీరు అన్నీ గుర్తుకు వస్తున్నాయి.

'ఎవరికి ఏ అవసరం అన్నా నిద్రలో లేచి వెళ్ళేవాడు. ఒక్కొక్కసారి వెళ్లిన పనులు అవకపోతే రెండుమూడురోజులు ఉండిపోయేవాడు. ఎక్కడికి వెళ్ళేది, ఎప్పుడు వచ్చేది చెప్పేవాడు కాదు. బిక్కుబిక్కుమంటూ ఉండిపోయేది. ఎవరైనా పోయారంటే అక్కడ ఉండేవారికి అన్నిరకాలుగా వీలైనంత సాయం చేసి వచ్చేవాడు.

తన వాళ్లందరి కోసం ఏ టైంలో అయినా ఆర్థికంగా కానీ, వైద్యం ఇప్పించడానికి గానీ ఒకటేమిటి?

ఎన్నో ఉపకారాలు చేసేవాడు. అందరూ మెచ్చుకోవాలని చేసేవాడా? లేక అభిమానం ఉండి చేసేవాడా ఏమిటి? వాళ్లకి సేవ చేయడం వలన పుణ్యం వస్తుంది అని చేసేవాడా?

నేను ఎన్నో రాత్రులు ఒక్కర్తినే కూర్చుని ఏడ్చేదానిని. తన ఉద్యోగ వివరాలు గానీ, జీతం కానీ, అప్పులు గానీ ఏవీ చెప్పేవాడు కాదు. ఎవరి పనికో సమో వెళ్ళి నెలలు నిండిన భార్యను వదిలేశాడు.

భర్త దగ్గర లేకుండానే రవీంద్ర పుట్టేడు.

తన భార్య మంచితనం అర్థం చేసుకునేందుకు పదిహేనేళ్ళు పట్టింది. భర్త నిరాదరణ వల్ల కుటుంబ సభ్యులందరికీ లోకువ అయిపోయింది.

నా అన్నదమ్ములు, భాస్కర్ అన్నదమ్ములు కూడా భార్యా పిల్లలను చూసుకోవడమే గానీ ఇలా ఎవ్వరూ లేరు. బహుశా భాస్కర్ చిన్నప్పటినుంచి చదువుకునే టైంలో ఇంటి దగ్గర లేడు. ఒక గురువు దగ్గర ఉండి వాళ్లకి కావలసిన పనులు చెయ్యడం. అక్కడే భోజనం చేసి చదువుకోవడం. జీవితంలో పడరాని కష్టాలు పడ్డాడు. దానివల్ల ఎవరి కష్టం చూడలేడేమో.

భార్యకు ప్రతీది చెప్పకూడదు. భార్య వచ్చింది దానితోటే ఉండిపోయాడు అనుకుంటారని ఏదో భయం.

నన్ను నమ్ముకుని తనవాళ్లను వదులుకుని వచ్చింది అనే సానుభూతి కూడా లేదు.

నేను కొత్తలో కొంత బాధపడినా పిల్లలు ఎదుగుతూ ఉంటే పిల్లలతో కాలక్షేపం... పిల్లలే నా ప్రాణం... పిల్లలను మాగా తీర్చిదిద్దాలి...ఇలా అనుకుని సంతృప్తి పడేదాన్ని' సుగుణకి గతం గుర్తుకొచ్చింది.

'నా వాళ్లమీద నాకున్నట్టే భాస్కర్‌కి కూడా వాళ్ళ వాళ్లమీద ఉంటుంది కదా! నేను మధ్యలో వచ్చాను. వాళ్లు చిన్నప్పటినుంచీ కలిసి ఉండేవారు. భాస్కర్ చేసే పుణ్యాలు, ఉపకారాలు నన్ను నా పిల్లలను రక్షించుతాయి' అని తనలో తానే ఆత్మవిమర్శ చేసుకుంది సుగుణ.

కానీ భాస్కర్‌కి వాళ్ళ వాళ్ల మీద ఉన్న ప్రేమ, మమకారంలో వెయ్యోవంతు కూడా వాళ్ళకు భాస్కర్ మీద లేదు. అది తల్చుకునే భాస్కర్ బాధపడుతున్నాడు.

భాస్కర్‌కి స్వార్థం లేదు. తను కావాలనుకునేది అభిమానం, ప్రేమ. అది ఒక్కటి వాళ్ళ వాళ్ల ద్వారా పొందగలిగితే భాస్కర్‌కి మళ్ళీ మునుపటి చురుకు వస్తుంది' అనుకుంది సుగుణ.

అలా చేయగలిగితే ఈ సంఘంలో ఎంతోమందికి ఎన్నోరకాలుగా ఆపదలో.. అవసరాలలో ఆదుకుంటాడు. ఆయన బలం ఆయనకు వచ్చేలా చెయ్యాలి. ఏం చెయ్యాలి? ఎలాచెయ్యాలి? ఈరోజు భాస్కర్‌కి అన్నీ ఉన్నాయి. ఇల్లు వాకిలి, ఆస్తి, ఎదిగిన పిల్లలు ప్రకృతిలో ఉన్న అందం అంతా తన ఇంటిలోనే ఉంది.

ఎంతో సంతోషంగా గడపవలసిన ఈరోజులు.. ఎందుకింత బాధతో వెళ్ళదీయాలి? ఈయన సేవలు ఎందరికో ఉపయోగపడాలి. ఒకరికి సేవ చెయ్యాలని, ఉపకారం చెయ్యాలని ఆపదలో ఆదుకోవాలని...కొందరికే ఉంటుంది.

## స్థూలకాయానికి చికిత్స

లావుతో అనేక ఆరోగ్యసమస్యలు ఎదురవుతాయి. కాబట్టి చాలామంది లావు తగ్గడం కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. మీరు లావు తగ్గాలనుకున్నా లేక మీకేదైనా అనారోగ్యం అంటే మోకాళ్ళనొప్పులు, షుగర్, బిపీ, హృద్రోగాలు, క్యాన్సర్, అలర్జీ, థైరాయిడ్, అల్సర్, కిడ్నీ సమస్యలు, గురక, ఆస్తమా ఇత్యాదివి ఏవైనా సరే ఖర్చులేకుండా ఇంట్లోనే కూర్చుని మీరు మీ సమస్యను తొలగించుకుని ఆరోగ్యవంతులుగా కావచ్చు. ఇందుకోసం ఆస్థా ఛానెల్ వారు స్వామి రామ్‌దేవ్ ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. బిపి, షుగర్, థైరాయిడ్ వంటి జబ్బులు జీవితాంతం మనల్ని వదలవని ఎల్లకాలం మందులు వాడాలని అనుకునేవారు ఆయన సలహాలు పాటించి తమ ఆరోగ్య సమస్యలనించి ఉపశమనం పొందవచ్చు. ప్రాణాయామం, సులభతరమైన వ్యాయామాలు చేయడం నేటినుంచే ఆరంభించండి.

-అనితాసాగర్

## క్రాంతి ప్రదర్శన

పేలుడు, మండుతున్న రెండు లక్షల నక్షత్రములు కలిగిన ఉల్కలజల్లుతో నవంబర్ 13 1833 సంవత్సరంలో ఉత్తర అమెరికా ఆకాశమంతా ప్రకాశవంతంగా వెలిగిపోయిందట.

-కె.సత్యనారాయణ



అది ఈ భాస్కర్‌కి ఉంది.

దేశానికి పనికొచ్చే ఇలాంటి మనిషిని ఆరోగ్యంగా, ఆనందంగా ఉండేలా చెయ్యాలి. ఎలా చెయ్యాలి?' ఆలోచిస్తోంది సుగుణ.

"రవీంద్రా! ఇందాక పోస్ట్‌మెన్ ఏదో కవరు ఇచ్చాడు టేబుల్ మీద పెట్టాను చూడు" కవర్ విప్పుతూనే రవీంద్ర "అమ్మా! ఇంటర్వ్యూకి వెళ్ళాను కదా సెలెక్ట్ అయ్యాను. జాయిన్ అవ్వమని ఆర్డర్స్ వచ్చాయి" రవీంద్ర ముఖం ఆనందంతో వెలిగిపోతున్నది.

"ఎప్పుడు జాయిన్ అవ్వాలో చూడు" అంది తల్లి.

"ఫస్ట్ తారీఖున హైదరాబాద్‌లో. ఇంకా ఐదురోజులే ఉంది...అంతే..." అన్నాడు రవి.

"పోనీలే. అన్నయ్య, నువ్వు ఒకచోటే ఉండవచ్చు. అయితే ఇప్పటినుంచి అన్నీ సర్దుకో" అంది తల్లి.

"అమ్మా! నాన్నరాగానే ఈ విషయం చెప్పు. నా ఫ్రెండ్స్ అందరికీ ఈ విషయం చెప్పాలి"

అంటూ బట్టలేసుకుని వీధిలోకి వెళుతూ ఉంటే గేటుదాకా సుగుణ వెళ్ళి "పెదబావకి, చిన్నబావకి ఫోన్స్ చెయ్యి!అక్కలు పొంగిపోతారు" అంది.

ఇంజనీరింగ్ చదివిన రవీంద్రకు ఇంత వేగంగా, ఇంత మంచి ఉద్యోగం వస్తుంది అనుకోలేదు. ఇంకా జిఆర్ఇ రాయాలని, ఫారిన్ వెళదామని రాత్రి పగలు కష్టపడి చదువుతున్నాడు.

'ఇంకవీడు వెళ్ళిపోతాడు. మనకి తోడుగా ఉండేవాడు. ఇక మనమిద్దరమే ఉండాలి' భాస్కర్, సుగుణ చాలా విచారంగా అనుకున్నారు. కొడుకుకి ఉద్యోగం వచ్చిందని సంతోషించడమా? వదిలి వెళ్తున్నాడని బాధపడడమా?

"సుగుణా! నలుగురు పిల్లలు ఉండి కూడా మనం ఒక్కరం అయిపోయాం. ఆఖరుగా నేను తెలుసుకున్నదేమిటంటే నాకు-నువ్వు, నీకు-నేను. నీ విలువ తెలుసుకోలేక నిన్ను చాలా నిర్లక్ష్యంగా చూసేవాడిని. నీతో చెప్పకుండా నీకు తెలియకుండా నా వాళ్ల కోసం నేను ఎన్నో చేశాను" అన్నాడు భాస్కర్.

"మీరేమైనా పరాయివాళ్లకు చేశారా? ఒక ఇంట్లో మనుషులు... మీ అమ్మగారు వడ్డిస్తూ ఉంటే చుట్టూ కూర్చుని తినేవారు. మీ పై వాళ్లు మీ తల్లిదండ్రులను చూస్తారు. క్రిందివాళ్లను చదివిస్తారు. మీరు మీ తరువాత వారిని చూస్తారు. చదివిస్తారు. అది బాధ్యత...అభిమానం... దాని గురించే పదే పదే గుర్తుచేసుకోకూడదు. చేసెయ్యడం, వదిలేయడం అవతలివాళ్ళు గుర్తుంచుకోవాలి అని అనుకోకూడదు"

"మనం కాశీ వెళ్లాం! అక్కడ మామ్మగారు పదిరోజులు మన దగ్గర ఏమీ తీసుకోకుండా భోజనం పెట్టేవారు. ఆవిడ చాలామందికి అలాగే పెడతారు. ఆవిడ నైజం..! నేను ఇంతమందికి భోజనం పెట్టాను అని ఏరోజూ అనలేదు. కానీ మనం గుర్తుంచుకున్నాం" అంది సుగుణ.

ఎవరైనా, ఎప్పుడైనా మనకు వీలయినంత చేయడం, వదిలేయడం. ఏవండీ! రవీంద్ర మళ్ళీ వెళ్ళిపోతే మీ ఒక్కరికీ వదిలి వెళ్ళడానికి అవదు. ఆడపిల్లలిద్దరినీ చూసి వస్తానండి. ఈ రాత్రికి మీకు వంటచేశాను. రేపు సాయంత్రానికి వచ్చేస్తాను. రేపు మధ్యాహ్నం ఒక్కపూట హోటల్‌లో భోజనం చెయ్యండి" అంది సుగుణ.

"సరే ఒక్కరోజే కదా! వెళ్ళిరా మనమల ముద్దుల్లో పడి అక్కడే ఉండిపోకు" అన్నారు భాస్కర్.

భాస్కర్ స్నానం చేసి దేముడు దగ్గర పాతపూలు తీసి, కొత్త పూలు పెడుతున్నాడు. గేటు చప్పుడైంది. పాలు వచ్చేయేమో అని అనుకుని హాల్లోకి వచ్చేసరికి భాస్కర్ పెద్దన్నయ్య, చిన్నన్నయ్య వదినలు, అక్క చెల్లెలు పిల్లలతో సహా అందరూ వచ్చేరు.

భాస్కర్‌కి నోటంట మాట రాలేదు. ఆనందం, ఆశ్చర్యం. 'నేను అనవసరంగా అపార్థం చేసుకున్నాను. నావాళ్లకి ఎంత ప్రేమ. అభిమానం. సుగుణ అన్నది కూడా. ఏదో ఒకరోజు వస్తారని' తనని తాను తమాయించుకుని అన్నయ్యలను ఇద్దరినీ పట్టుకుని కౌగిలించుకుని, కళ్లంట నీళ్ళు తుడుచుకుంటూ అనుకున్నాడు భాస్కర్.

ఆ వచ్చిన వాళ్ళు కూడా భాస్కర్‌ని చూసి నిశ్చేష్టులయ్యారు. "లోపలికి రండి" అని కూర్చోబెట్టాడు భాస్కర్.

రవీంద్రని పంపించి టిఫిన్స్ తెప్పించి దగ్గర ఉండి అందరికీ పెట్టాడు.

భాస్కర్‌కి చెప్పలేనంత సంతోషం, సంతృప్తి.

సాయంత్రం సుగుణ వచ్చింది. "సుగుణా! నీవన్నట్టే మా వాళ్ళందరూ వచ్చారు" అని పరిగెడుతూ సుగుణను పట్టేసుకున్నాడు భాస్కర్. మరో ముప్ఫై ఏళ్లు వెనక్కి వెళ్లినట్టు కనబడ్డాడు భాస్కర్. పిచ్చి భాస్కర్! తనవాళ్లకి తనకి సీరియస్‌గా ఉందని టెలిగ్రాం ఇచ్చినట్టు తెలియదు.

★



## మడి కట్టుకోను

'సారీ నాకు పెళ్లయింది', 'ఎక్స్‌ట్రా' చిత్రాల తార రుతిక తాను పోషిస్తున్న పాత్రల గురించి సమర్థించుకుంటోంది. ఈ చిత్రాల్లో ఆమె పాత్రలు ఎన్నో విమర్శలకు గురయ్యాయి. అయితే ఇప్పుడు నడుస్తున్న ట్రెండ్‌ని బట్టి ఇలాంటి పాత్రలు కామన్ అంటోంది రుతిక. 'సినిమా ఇండ్రస్టీలో పాత్రల స్వభావం మారిపోతోంది. అలాంటప్పుడు వాటికి తగ్గట్టుగా మనం పాత్రల్ని ఎంపికచేసుకోవాలి. మడికట్టుకు కూర్చుంటే ఇంటికెళ్ళిపోవాల్సిందే' అంటోంది ఈ సెక్సీ తార రుతిక.

